మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి లాంటి మహనీయుల బాటలో నడవాలి

పేదల మోములో చిరునవ్వు చూసేలా అధికారులు సేవలందించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-విజయనగరం: జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి లాంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేసే అధికారులు, కింది స్థాయి ఉద్యోగులు తమ వద్దకు వచ్చే పేద ప్రజలతో ప్రేమగా మెలగాలని.. వారి మోములో చిరునవ్వు చూసేలా సేవలందించాలని కలెక్టర్ నాగలక్ష్మి.ఎస్ హితవు పలికారు. గాంధీజీ పలికిన తలిస్మాన్ మాటను గుర్తుకు తెచ్చుకొని పేదలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ అండగా నిలవాలని సూచించారు. అక్టోబర్ 02, మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కలెక్టర్ వారి విగ్రహాలకు, చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.డి. అనిత, ట్రైనీ కలెక్టర్ వెంకట త్రివినాగ్, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల ఆధ్వర్యంలో...

విజయనగరం టౌన్ : మహాత్మా గాంధీ చూపిన స్ఫూర్తి భవిష్యత్ తరాలకు మార్గదర్శి అని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర

స్వామి శ్లాఘించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని వీటి అగ్రహారంలో ఉన్న పారిశ్రామిక శిక్షణా కేంద్రం ఆవరణలో నూతనంగా ఏర్పాటుచేసిన గాంధీ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అలాగే వైసీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద నిర్వహించిన సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు. సమాజంలో వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి వైసీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో సన్మానించి నిత్యవసర వస్తువులను అందజేశారు. కార్మిక, పోలీస్, నర్స్, పారిశుద్ధ్య కార్మికురాలు, రిక్షా కార్మికుడు, కుమ్మరి వర్తకుడు ఇలా అనేక రంగాలలో సేవలు అందించిన వారిని గుర్తించి అభినందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ పరదేశ పాలకుల నుండి భారతీయులను స్వేచ్ఛ వాయువులు పీల్చుకునేందుకు అహింసా మార్గమనే ఆయుధంతో పోరాటం చేసి విజయులైన మహాత్మా గాంధీ ఎన్నటికీ చరిత్రలో నిలిచే ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ గిరి, వైసిపి యువజన విభాగం నాయకులు ఈశ్వర్ కౌశిక్, సంఘం రెడ్డి బంగారనాయుడు తదితరులు పాల్గొన్నారు.

నగర మేయర్ విజయలక్ష్మి ఆద్వర్యంలో...

జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలు భావితరాలకు ఆదర్శమని మేయర్ విజయలక్ష్మి అన్నారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా

నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసిన మేయర్ విజయలక్ష్మి, కార్యాలయ సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ బ్రిటిష్ వారి దాస్య శృంఖలాల నుండి భారతీయులకు విముక్తి కల్పించిన మహాశక్తిగా బాపూజీ కొనియాడపడుతున్నారని అన్నారు. ఆయన కలలుగన్న గ్రామ స్వరాజ్యస్థాపన దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను ఏర్పాటుచేసి అవినీతి రహితంగా ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి అందిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ఆధ్వర్యంలో...

శృంగవరపుకోట: గాంధీజీ శాంతి, సత్యానికి ప్రతీక అని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతి సందర్భంగా ఎస్.కోట మండల కేంద్రంలోని బాపూజీ భవన్లో గల గాంధీజీ విగ్రహానికి ఎమ్మెల్సీ రఘురాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ... మహాత్మాగాంధీ భారత దేశ స్వాతంత్ర్యం కోసం సత్యాగ్రహ ఉద్యమాన్ని ప్రారంభించి సత్యం, అహింస మార్గదర్శకుడుగా మహాత్మాగాంధీ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచారన్నారు. మహనీయుని ఆశయాల బాటలో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. కార్య క్రమంలో ఎస్.కోట మేజర్ పంచాయితీ సర్పంచ్ జి.సంతోషికుమారి, ఎం.పి.టి.సి రాకోటి దారగిరి, వార్డు మెంబర్ అప్పారావు, బాపూజీ సేవా సంఘం అధ్యక్షులు మోపాడ శివప్రసాద్, సభ్యులు స్వామినాయుడు, శ్రీరాములు, శ్రీనివాసరావు, నాయకులు మోపాడ శ్రీను, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో...

విజయనగరం: జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా జెడ్పీ చైర్మన్ కార్యాలయంలో జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసత్యం, అహింసలే ఆయుధాలైన జాతిపిత మహాత్ముని జీవితం యావత్ ప్రపంచ మానవాళికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ప్రభుత్వ సేవలు గ్రామంలోనే అందిస్తూ మెరుగైన వైద్య సేవలను గడప వద్దకే అందిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో రాజకుమార్ ,చీపురుపల్లి జడ్పిటిసి వలిరెడ్డి శ్రీనివాస్ నాయుడు, డి ఎల్ డి ఓ నిర్మల దేవి జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

జయంతి వేడుకల్లో అదికారులు, నాయకుల నివాళులు

డిసిఎంఎస్ చైర్‌పర్సన్ భావన విక్రమ్ ఆధ్వర్యంలో..

విజయనగరం: మహనీయులను ఆదర్శంగా తీసుకుని వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని ఉమ్మడి విజయనగరం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) చైర్ పర్సన్ డాక్టర్ అవనాపు భావన, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం,అల్లూరి సీతారామరాజు జిల్లాల వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ జోనల్ ఇంచార్జ్ అవనాపు విక్రమ్ అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి సంద ర్భంగా డిసిఎంఎస్ కార్యాలయంలో అవనాపు భావన విక్రమ్ దంపతులు గాంధీజి, లాల్ బహదూర్ శాస్త్రిల చిత్రపటాలకు పూలమాలలు వేసి,నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ సిబ్బంది రాఘువులు, సూరప్పడు, రాజు, గోవింద్, వైసీపీ నాయకులు మద్దిల అప్పలనాయుడు,ఎన్నింటి నరసింగరావు,సిరిసెట్టి పైడిరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అప్పల నర్సయ్య ఆధ్వర్యంలో...

గజపతినగరం : మహాత్మా గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని ఎమ్మెల్యే అప్పల నరసయ్య అన్నారు వైసీపీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసీపీ నేతలు వేమలి ముత్యాలనాయుడు, గార తౌడు, బూడి వెంకటరావు సామంతుల పైడిరాజు కరణం, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ రెడ్డి కి శాపనార్ధాలు...

సత్యమేవ జయతే దీక్షలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంపకృష్ణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: చంద్రబాబు నాయుడుపై రాజకీయ కక్షతో అక్రమ కేసు పెట్టి జైల్లో పెట్టిన పాపం ఊరికే పోదని, అంతకు అంత పాపం సీఎం జగన్ రెడ్డి అనుభవిస్తారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంపకృష్ణ శాపనార్ధాలు పెట్టారు. ఎస్.కోటలోని ఆకుల డిపో వద్ద 'సత్యమేవ జయతే' నిరాహారదీక్షలో పలువురు మహిళలు, నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొంప మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన అహింస మార్గంలో తమ అధినేత చంద్రబాబు నాయుడుకి మద్దతు తెలుపుతున్నామన్నారు. ఇందులో భాగంగా అధినేత చంద్రబాబు నాయుడు రాజమండ్రి సెంట్రల్ జైలులోను, చంద్రబాబు సతీమణి భువనేశ్వరి రాజమండ్రిలో సత్యమేవ జయతే దీక్షను మొదలుపెట్టారు. అలాగే ఢిల్లీలో టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేశ్ సత్యాగ్రహ దీక్షను చేపట్టారన్నారు. ముందుగా మహాత్మాగాంధీ చిత్రపటానికి గొంప క్రిష్ణ, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ దీక్షలో లగుడు రవికుమార్, గొంప వెంకటరావు, గొరపల్లి రాము, రాయవరపు చంద్రశేఖర్, జుత్తాడ రామసత్యం, ఇప్పాక త్రివేణి, గుమ్మడి వాణిభారతి, శృంగవరపుకోట నియోజకవర్గంలో ఉన్న రాష్ట్ర స్థాయి, టీడీపీ విశాఖ పార్లమెంటరీ, నియోజకవర్గ పరిధిలో ఉన్న టీడీపి నాయకులు, ఐదు మండలాల మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మరియు వివిధ హోదాల్లో గల మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, తెలుగుయువత, తెలుగుమహిళా, తెలుగురైతు, క్లస్టర్, యూనిట్ ఇంఛార్జిలు, బూత్ కోఆర్డినేటర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కుట్రపూరితంగానే అరెస్ట్ : కోళ్ల

వేపాడ: కుట్రపూరితంగానే చంద్రబాబును అరెస్ట్ చేసారని ఎస్ కోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆరోపించారు.మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్ట్ కు నిరసనగా ఆయన సతీమణి నారా భువనేశ్వరి రాజమండ్రిలో చేస్తున్న దీక్షకు మద్దతుగా మండలంలోని పాటూరు గ్రామంలో టీడీపీ శ్రేణులు చేస్తున్న సామూహిక నిరాహార దీక్షా శిబిరాన్ని సోమవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోళ్ల మాట్లాడారు. అవినీతి చక్రవర్తిగా పేరు గడించి 16నెలల పాటు జైలులో ఉన్న జగన్ ను గెలిపించి ప్రజలు తప్పు చేసారన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని కోళ్ల అభిప్రాయపడ్డారు. మండలపార్టీ కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి సారథ్యంలో జరుగుతున్న సామూహిక నిరాహార దీక్షలో మండల పార్టీ ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి, టీడీపీ మండల నాయకులు ముమ్మన అప్పలనాయుడు, చల్లా వెంకటరావు, గుంటుపల్లి దేముడునాయుడు, నిరుజోగి అమ్మతల్లి నాయుడు, వేచలపు జగ్గిబాబు, కోన సత్యం, గొర్రుపోటు రాము, సంజయ నాయుడు,ఎంపీటీసీ ద్వారపూడి మంగమ్మ, సర్పంచ్ కొట్యాడ వెంకటలక్ష్మి, పోతల గణపతి, దెక్క దేముడునాయుడు, ఏడువాక అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ఏం తప్పు చేశారు : కిమిడి

చీపురుపల్లి: తమ అధినేత చంద్రబాబుపైన.. నారా భువనేశ్వరి, బ్రాహ్మణిలపైన వైసీపీ మంత్రులు ఇష్టానుసారంగా మాట్లాడటం సరికాదని విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. అనవసరంగా నోరు పారేసు కుంటున్నారని, ఇది తగదని హెచ్చరించారు. సోమవారం నిరసన దీక్షకు మద్దతుగా చీపురుపల్లిలో నియోజకవర్గ ప్రధాన నాయకులు వెన్నె సన్యాసి నాయుడు, తిరుమల రాజు కిరణ్ కుమార్ రాజు, రౌతు కాము నాయుడు, చనమల మహేశ్వర రావు,రెడ్డి గోవింద, పిళ్లా అప్పలనాయుడు,సంచాన సన్యాసి నాయుడు, గొర్లె రాము నాయుడు, తదితరులు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చంద్రబాబు ఏం తప్పు చేశారని ప్రశ్నించారు. రాజకీయంగా అణగదొక్కాలనే ఉద్దేశంతోనే సీఎం జగన్ అధికారంతో చంద్రబాబుపై తప్పుడు కేసులు బనాయించారన్నారు. ఈ సందర్భంగా గరివిడి మండ లం చుక్కవలస గ్రామానికి చెందిన సీహెచ్ లాస్య.. గాంధీ వేషధారణతో దీక్షలో పాల్గొని చంద్రబాబుకు మద్దతు తెలిపింది. కార్యక్రమంలో దన్నాన రామ చంద్రుడు, బలగం వెంకట రావు, మహంతి అప్పల నాయుడు, రౌతు నారాయణ రావు, గవిడి నాగరాజు, కెల్ల రామారావు, మీసాల నవీన్,మీసాల శ్రీధర్, గంట్యాడ సత్యనారాయణ, దన్నాన సూరప నాయుడు, బేవరపురుషోత్తం నాయుడు, వెంపడాపు లక్ష్మి నాయుడు, ఆదినారాయణ,గంద్రేటి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాల గొంతునొక్కడం సరికాదు : సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ

విశాలాంధ్ర-విజయనగరం: మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తున్నామనీ సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ తెలిపారు. వైసీపీ పాలనలో ప్రతిపక్షాల గొంతునొక్కే ప్రయత్నం జరుగుతోం దని ఆయన ఆరోపించారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసన తెలుపుతూ రాజాంలో సోమవారం టిడిపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. వారికి సంఘీభావం తెలుపుతూ ఒమ్మి రమణ తదితర సిపిఐ నాయకులు దర్నాలో పాల్గొన్నారు. ఈ ధర్నా లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణతో పాటు సిపిఐ నియోజవర్గ సహాయ కార్యదర్శి లు ఉల్లాకుల నీలకంటేశ్వర యాదవ్ ,సింగారపు కనకరాజు, కార్యవర్గ సభ్యులు గంగరాజు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పిరిడిలో ప్రజా కళామండలి కళాకారుడు తూముల సింహాచలం ఇంట్లో ఎన్ఐఏ సోదాలు

30న హైదరాబాదులో హాజరుకావాలని నోటీసులు జారీ

విశాలాంధ్ర-బొబ్బిలి: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఇటీవల ప్రజాసంఘాల నాయకులు ఇండ్లలో కార్యాలయాల్లో ఎన్ఐఏ పోలీసు అధికారులు సోదాలు చేస్తున్న భాగంలో విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం పిరిడి గ్రామంలో సోమవారం ఉదయం సుమారు 5.30 గంటల సమయంలో నేషనల్ ఇన్విస్టిగేషన్ ఏజెన్సీ(ఎన్ఐఏ) పోలీసులు అదే గ్రామానికి చెందిన ప్రజా కళామండలి గాయకులు తూముల సింహాచలం అలియాస్ బాస్ అనే వ్యక్తి ఇంటిని క్షుణ్ణంగా సోదాలు చేశారు. సోదాల్లో ప్రజా సంఘాలకు సంబంధించిన కొన్ని కరపత్రాలను, వెనకబడ్డ కురాకుల కులం కు బీసీ లో రిజర్వేషన్ కల్పించాలని గతంలో చేసిన పోరాటాలకు సంబంధించిన కరపత్రాలను, ప్రజా కళా మండలి పాటల పుస్తకం , తూముల సింహాచల వినియోగిస్తున్న సెల్ ఫోనును స్వాధీనం చేసుకుని ఈనెల 30న హైదరాబాద్లో ఎన్ ఐ ఏ పోలీసులు ముందు హాజరు కావాలని నోటీసులు జారీ చేశారు. దీంతో పిరిడి గ్రామంలో ఏం జరుగుతుందో తెలియక సింహాచలం కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆందోళన చెందినట్లు గ్రామస్తులు విలేకరులకు తెలిపారు. ప్రజా కళామండలి గాయకుడు తూముల సింహాచలం విలేకరులతో మాట్లాడుతూ ఎన్ ఐఏ పోలీస్ అధికారులు తనపై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని, ప్రజా కళా మండలి గాయకుడినే తప్ప నాకు ఎన్ ఐ ఏ పోలీస్ అధికారులు చేస్తున్నా ఆరోపణలు లకు తనకు ఎటువంటి సంబంధం లేదని ప్రజా సంఘాలు కార్మిక సంఘాలు కార్యక్రమాల్లో పిలిస్తే గేయాలు వినిపించడమే తప్ప తనకు ఎటువంటి సంబంధం లేదని వ్యవసాయ పనులు చేసుకునే జీవనం సాగిస్తున్నానని అన్నారు.

ఖైదీల హక్కులకై రూపొందించిన చట్టాలను సద్వినియోగం చేసుకోండి

మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి టి వాసుదేవన్

విశాలాంధ్ర-బొబ్బిలి: వివిధ కేసుల్లో అరెస్టు కాబడి ప్రస్తుతం సబ్ జైల్లో ఉంటున్న ఖైదీలకు మూడు సంవత్సరాలు లోపు జైలు శిక్ష లకు సంబంధించిన ఖైదీలు 60 రోజులు పైబడి సబ్ జైల్లో బెయిల్ రాకుండా ఉన్న ఖైదీలకు జామీన ఉన్న లేకపోయినా వారిని విడుదల చేయాలని భారత సుప్రీంకోర్టు హైకోర్టు ఆదేశాలు ఉన్నాయని అటువంటి ఖైదీలు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి టి వాసుదేవన్ పిలుపునిచ్చారు. పట్టణం స్థానిక సబ్ జైల్లో సూపరిడెంట్ అధికారి పాత్ర ఆధ్వర్యంలో ఖైదీల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి టివాసుదేవన్ పాల్గొని ఖైదీల హక్కులను విధులను అవగాహన కల్పించారు. మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో పేదలకు మహిళకు అందిస్తున్న ఉచిత న్యాయ సేవలు సద్వినియోగం చేసుకో వాలని కోరారు. సబ్ జైల్లో ఖైదీలకు ఎటువంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం సరోజినమ్మ, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జె సౌమ్య జోష్ని, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంటి గోపాలకృష్ణ శర్మ, మండల న్యాయ సేవా సంస్థ ప్లానల్ న్యాయవాదులు శ్రీ లక్ష్మీ దీపావళి, సిహెచ్ ఎల్వీ ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

గాంధీజీ అహింసా మార్గం స్ఫూర్తిగా తీసుకోవాలి

కలెక్టర్ నిషాంత్ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం : గాంధీజీ అహింసా మార్గం స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ జ్యోతి ప్రజ్వలనచేసి పూలమాలాలంకరణ చేసినివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత జాతికి మహాత్మా గాంధీజీ గొప్ప స్ఫూర్తి ప్రదాతన్నారు. దక్షిణ ఆఫ్రికా స్వాతంత్ర్య ఉద్యమంలోను భాగస్వామ్యమై నడిపించారన్నారు. ఎన్నో ఉద్యమాలకు అహింసా మార్గంలో రూపకల్పన చేసి గొప్ప మార్గదర్శకత్వం వహించారని జిల్లా కలెక్టర్ అన్నారు. మహాత్మా గాంధీజీ మార్గం అనుసరణీయం, ఆచరణీయం అని పేర్కొంటూ కొత్త సంకల్పం తీసుకోవాలని పిలుపునిచ్చారు. లాల్ బహదూర్ శాస్త్రి గొప్ప పరిపాలనా దక్షులని అన్నారు. జేసీ ఆర్.గోవిందరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ అహింసా వాదంతో మానవాళికి నూతన పంథాను చూపించారని అన్నారు. స్వాతంత్ర్య సముపార్జనలో ప్రముఖ పాత్ర పోషించి భారతీయులు స్వేచ్ఛా వాయువులు పీల్చే విధంగా చేశారన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకటరావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకరరావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి జి.మల్లిఖార్జున, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా విద్యా శాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్, జిల్లా సర్వే సెటిల్మెంట్ అధికారి రాజకుమార్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి విజయ గౌరి, జిల్లా కార్మిక సంక్షేమ అధికారి రామ కృష్ణా రావు, జిల్లా ఖజాన అధికారి మన్మథ రావు తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏ పీఓ ఆధ్వర్యంలో... జయంతి వేడుకలు

పార్వతీపురం: స్థానిక ఐటిడిఎ గిరిమిత్ర సమావేశ మందిరంలో మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలను పురస్కరించుకుని గాంధీజీ చిత్రపటానికి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సి విష్ణు చరణ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీజీ గొప్ప స్ఫూర్తి ప్రదాత, మార్గదర్శి అన్నారుఅహింసా సిద్ధాంతం మానవాళికి గొప్ప మేల్కొలుపు అన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయనతో పాటు ఐటీడీఏ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఐటిడిఎ ఏపీఓ ఆధ్వర్యంలో...

సీతంపేట: ఐటిడిఎ ఏపీవో వై.రోసిరెడ్డి ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. గాంధీజీ దేశానికి చేసిన సేవలను ఈ సంధర్భంగా కొనియాడారు. అదేవిధంగా సీతంపేట మండల కేంద్రంలో గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాల మరియు బాలురు ఆశ్రమ ఉన్నత పాఠశాల, హడ్డుబంగి బాలికల ఆశ్రమ పాఠశాలలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ఉద్యోగులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జోగారావు ఆధ్వర్యంలో...

పార్వతీపురం టౌన్: జాతిపిత మహాత్మాగాంధీ జీవితం ప్రపంచానికే స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. గాంధీజీ జయవంతి సందర్భంగా పురపాలక సంఘంలో ఉత్తమ సేవా దృక్పథం కనపరిచిన కార్మికులను ఘనంగా సత్కరించి సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ గారు కలలు కన్న గ్రామ స్వరాజ్యం స్థాపన దిశగా మన రాష్ట్ర ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గ్రామ స్వరాజ్యం స్థాపన దిశగా ప్రజల ముంగిటకు ప్రభుత్వ సేవలను తీసుకు వస్తూ గ్రామ వార్డు సచివాలయం వ్యవస్థలను, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేశారన్నారు. అనంతరం స్థానిక గాంధీ సత్రంలో ఏర్పాటుచేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్మన్లు యిండూపూరు గున్నేశ్వర రావు, కొండపల్లి రుక్మిణి, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, ఫ్లోర్ మంత్రి రవికుమార్, జెసిఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, వివిధ వార్డుల కౌన్సిలర్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, వైసిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కమిషన్ సభ్యురాలు జయమణి ఆధ్వర్యంలో...

పార్వతీపురం: మహాత్మా గాంధీజీ 154వ జయంతి వేడుకలను పురస్కరించుకుని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న గాంధీజీ విగ్రహానికి రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే ఎస్.జయమణి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీజీ బాటలో నడవాలని పిలుపునిచ్చారు. గాంధీజీ గొప్ప స్ఫూర్తి ప్రదాత, మార్గదర్శి అన్నారుఅహింసా సిద్ధాంతం మానవాళికి గొప్ప మేల్కొలుపు అన్నారు. ఆమెతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ భద్రత అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-సీతంపేట: మండల కేంద్రంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ దినోత్సవ భద్రత ర్యాలీ కార్యక్రమాన్ని ఏఈ జి.నీలిమ ఆధ్వర్యంలో 33/11 కేవీ విద్యుత్ కార్యాలయం నుండి సీతంపేట మెయిన్ రోడ్ లో సిబ్బంది ఆధ్వర్యంలో విద్యుత్ సేఫ్టీ ర్యాలీని నిర్వహించారు. విద్యుత్ సిబ్బంది విది నిర్వహణలో పూర్తిస్థాయిలో దృష్టి సారించి తమ కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని విధులు నిర్వహించాలని, ఎటువంటి ప్రమాదాలకు గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలని, ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించాలని తమ కార్యాలయ ఆవరణలో ప్రతిజ్ఞ చేశారు, ప్రజలకు ఎటువంటి విద్యుత్ వినియోగంలో ఇబ్బందులు వచ్చిన సకాలంలో సిబ్బంది స్పందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది విద్యుత్ సిబ్బంది సింహాచలం పవన్ రాము తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతిపిత 154వ జయంతి

విశాలాంధ్ర-పార్వతీపురం: మన్యం జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ఎస్బి మరియు ఎస్టీ సెల్ , పార్వతీపురం సబ్ డివిజన్ డిఎస్పీ మురలీధర్ , ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అహింసామార్గంలో సత్యాగ్రహమే ఆయుధంగా పోరాడి బ్రిటిష్ పాలకులను తరిమికొట్టి అఖండ భారతావనికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు ప్రసాదించిన మహానుభావుడు జాతిపిత మహాత్మాగాంధీ అని, గాంధీజీ మార్గం అన్ని తరాలకు ఆదర్శప్రాయమని అన్నారు. నేటితరం యువతీ యువకులు, మహాత్మా గాంధీ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని ముందుకు అడుగులు వేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ సిఏచ్. లక్ష్మణరావు,ఆర్ఐ శ్రీనివాసరావు,జిల్లా ఆర్మడ్, స్పెషల్ బ్రాంచ్, డి.సి.ఆర్.బి అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

5న సామూహిక గృహ ప్రవేశాలు

కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న పేదలందరికీ ఇల్లు సామూహిక గృహ ప్రవేశాలు ఈ నెల 5వ తేదీన జరుగుతాయని,రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల ఇళ్ల సామూహిక ప్రారంభోత్సవాలలో భాగంగా జిల్లా స్థాయి కార్యక్రమాన్ని పార్వతీపురం మండలం కృష్ణపల్లి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. కృష్ణపల్లి గృహ నిర్మాణ లేఔట్ ను జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావుతో కలిసి సోమవారం పరిశీలించారు. కృష్ణ పల్లి లేఔట్ లోని పూర్తయిన ఇళ్లను, కాలనీ ఆర్చ్ నిర్మాణ పనులను, డ్రైనేజీ నిర్మాణాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సామర్లకోట జగనన్న కాలనీ లే అవుట్ వద్ద రాష్ట్రంలోని ప్రతీ జిల్లా కి ఎంపిక చేసిన కాలనీలో పూర్తయిన ఇళ్ల నిర్మాణాలను సమాంతరంగా సామూహిక గృహ ప్రవేశాలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కృష్ణ పల్లి కాలనీ లేఔట్ లో 124 ఇల్లు మంజూరు కాగా 60 వరకు నిర్మాణాలు పూర్తి అయ్యాయి. ఆయా గృహాలకు ప్రవేశాలు జరగనున్నాయని వివరించారు. కాలనీ లే అవుట్ లో మురుగు కాలువ, ఇతర ఖాళీ ప్రదేశాలలో నీరు నిల్వ ఉండడాన్ని



పరిశీలించి నీరు నిల్వ ఉండకుండా ఎప్పటి నీరు అప్పుడు కాలువల ద్వారా వెళ్ళే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కాలనీ మ్యాప్ ఆధారంగా అవసరమైన మౌలిక సదుపాయాలు యుద్ధప్రాతిపదికన కల్పించాలని అన్నారు. గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఇళ్ళకు అన్ని పనులు పూర్తి చేయాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కూలీలతో కాలనీ లే అవుట్ వద్ద ఉన్న జంగిల్ ను శుభ్రపరచాలని, ప్రవేశ మార్గం వద్ద ఆర్చ్ నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. ఆయా శాఖలకు దిశా నిర్దేశం చేసిన పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. సభా స్థలం వద్ద గృహ నిర్మాణాల ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి జిల్లాలోని అన్ని మండలాల పూర్తయిన గృహ నిర్మాణాల ఛాయాచిత్రాలు ప్రదర్శించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కె.హేమలత, జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.రమేష్, ఈఈ అర్. ఐ.వి.ప్రసాద్ బాబు, ఆర్డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారి ఓ .ప్రభాకర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా పంచాయతి రాజ్ ఇంజినీరింగ్ అధికారి జి మల్లిఖార్జున, విద్యుత్ శాఖ ఏ ఈ పి. రామా రావు, తదితరులు పాల్గొన్నారు.

రామినాయుడు వలసలో 144వ సెక్షన్

ఏనుగుల సంచార నేపథ్యంలో అమలు అటవీ అధికారి ప్రసూన స్పష్టం

విశాలాంధ్ర- కురుపాం: ఏనుగుల సంచారం ఉన్న రామినాయుడు వలసలో 144వ సెక్షన్ అమలులో ఉందని జిల్లా అటవీ అధికారి జి.ఏ.పి ప్రసూన తెలిపారు. మండల తహశీల్దార్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారని ఆమె చెప్పారు. ఏనుగుల సంచారంపై అప్రమత్తంగా ఉండాలని ప్రసూన కోరారు. ఏడు ఏనుగులు జియ్యమ్మ వలస మండలం పెద మేరంగి కూడలి వద్ద రామినాయుడు వలస గ్రామం దగ్గరలో ఉన్నాయని ఆమె తెలిపారు. ఏనుగులను అటవీ శాఖ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని చెప్పారు. కన్నపుదొర వలస, పెద్దవలస, సుభద్రమ్మ వలస, సీమనాయుడు వలస, భట్లభద్ర, నిమ్మలపాడు, వెంకట్రాజ పురం, ఎరుకుల పేట, గౌరిం పేట ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. కొంత మంది అనవసరంగా, మద్యం సేవించి రహదారులపై వివిధ వేళలలో సంచరిస్తున్నారని వివరించారు. అటవీ అధికారులు, సిబ్బంది సూచనలు సలహాలు పాటించాలని ఆమె కోరారు. ఎటువంటి దుస్సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా 144వ సెక్షన్ ఉత్తర్వులను జియ్యమ్మ వలస మండలం ఎక్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ మరియు తహశీల్దార్ జారీ చేశారని, దీనిని ప్రజలు గమనించాలని ఆమె పేర్కొన్నారు. ఏనుగు "హరి" కొమరాడ మండలం నడిమివలస కొండపై ఉందని, రాత్రి సమయంలో కొండ దిగువకు వస్తుందని, తెల్లవారు జామున కొండ మీదకు వెళుతుందని తెలిపారు. రేగులపాడు, పెద్దకేర్జిల, చినకేర్జిల, బుజిగవలస, నడిమివలస మెట్ట, కోటిపాం, జంఝావతి, కుమ్మరిగుంట, ఆర్తామ్ గ్రామ ప్రజలు సాయంత్రం, తెల్లవారు జామున పొలాల్లోకి వెళ్ళునప్పుడు, ప్రయాణాలు సాగించినపుడు అప్రమత్తంగా ఉండాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ముందస్తు సమాచారాన్ని అటవీ అధికారుల నుండి తీసుకోవాలని ఆమె సూచించారు.

అసంఘటిత, వలస కార్మికులు ఈ-శ్రమ్ లో నమోదు కావాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: అసంఘటిత కార్మికులు, వలస కార్మికులు ఈ-శ్రమ్ పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని జోన్-1 కార్మిక శాఖ జాయింట్ కమీషనర్ (విశాఖపట్నం) ఎమ్. రామారావు తెలిపారు. అసంఘటిత, వలస కార్మికులకు ఉచితంగా ఈ-శ్రమ్ పోర్టల్ ద్వారా యూనివర్సల్ ఎకౌంట్ నెంబర్ కేటాయించడం జరుగుతుందన్నారు. కార్మికులకు గుర్తింపు కార్డు జారీ చేసి పంపిణీ చేస్తారని ఆయన చెప్పారు. గుర్తింపు కార్డు కలిగిన కార్మికులు ప్రమాదవశాత్తు మరణించినా, పూర్తి అంగవైకల్యం కలిగినా 2 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని ఆయన వివరించారు. దీనికి జిల్లా స్థాయిలో కలెక్టరు ఆధ్వర్యంలో సభ్యులుగా పోలీస్ సూపరింటెండెంట్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, కార్మికశాఖ అధికారి, మెంబర్ సెక్రటరీగా డిఆర్డిఏ పిడితో జిల్లా స్థాయి కమిటీ ఉంటుందని, ఆ కమిటీ ధరఖాస్తులు పరిశీలన చేస్తుందని ఆయన అన్నారు.ఈ శ్రమ్ పోర్టల్ లో పేర్లు నమోదు చేసుకున్న వలస కార్మికులకు రేషన్ కార్డులు లేకపోతే సమీపంలోని గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసి ఉంటే పౌర సరఫరాల శాఖ ద్వారా రేషన్ కార్డుల మంజూరుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కార్మికులు అందరూ దగ్గరలో గ్రామ, వార్డు సచివాలయాలను, సి.ఎస్.సి కేంద్రాలను సంప్రదించి ఈ - శ్రమ్ పోర్టల్ లో పేరును నమోదు చేసుకొని ప్రమాదవశాత్తు మరణించినచో కుటుంబం ఆర్థిక సహాయం, ఇతర సదుపాయాలు పొందాలని ఆయన కోరారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది, సి.ఎస్.సి కేంద్రాల సిబ్బంది నమోదు ప్రక్రియకు కార్మికులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : వైద్యం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సంఘాలు కృషి చేయడం చాలా గొప్ప విషయం అని ప్రముఖ వైద్యులు మాటూరు సతీష్ అన్నారు. అక్టోబరు 2 సోమవారం గాంధీ జయంతి సందర్భంగా క్వీన్ ఎస్.ఆర్.ఐ. హాస్పిటల్ నిర్వాహణలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ మరియు శ్రీ వాసవీ ఆర్యవైశ్య వెల్ఫేయిర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 'ఉచిత మెగా వైద్య శిబిరం 'ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.సతీష్ మాట్లాడుతూ చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్నవారు నిపుణులయిన డాక్టర్లును కలిసి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకునే అవకాశం వాసవీ క్లబ్ ఏర్పాటు చాలా గొప్ప విషయం అన్నారు. వాసవీ క్లబ్ అధ్యక్షుడు కందుల సంతోష్ మాట్లాడుతూ ఈ శిబిరం ఏర్పాటు చేయడానికి సహకరించిన ఎస్. ఆర్.ఐ. హాస్పిటల్ యాజమాన్యం కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ రీజినల్ చైర్మన్ ఆలవెల్లి శేఖర్,ప్రోజెక్టు చైర్మన్ మాచర్ల చంద్రశేఖర్ గుప్తా, సంఘం కార్యదర్శి సముద్రాల నాగరాజు, కోశాధికారి ఏ.వి.ఎస్.కుమార్,గుంపిన నారాయణరావు,వనిత క్లబ్ అధ్యక్షురాలు పేర్ల రమ్య,పి.వి.కుమారి,వనిత విజయం అధ్యక్షురాలు పలుకూరి ప్రభ, ఇందిరా, శ్రీ వాసవీ ఆర్యవైశ్య వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి పేర్ల సీతారామయ్య శెట్టి,క్వీన్స్ ఎస్.ఆర్.ఐ.సిబ్బంది కట్టమూరి మధు, తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీ

విశాలాంధ్ర-భోగాపురం: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం నెల్లిమర్ల నియోజకవర్గం ఇన్చార్జి కర్రోతు బంగార్రాజు సూచనమేరకు సోమవారం పోలిపల్లి గ్రామంలో పార్టీ అధ్యక్షుడు కర్రోతు సత్యన్నారాయణ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత కార్యనిర్వహక కార్యదర్శి కర్రోతు రాజు బూత్ కన్వీనర్ లు కర్రోతు రామునాయుడు సిరగం శ్రీను గ్రామ పార్టీ అధ్యక్షుడు చింతపల్లి రామకృష్ణ కర్రోతు విజయ్ కర్రోతు ఆనంద్ మామిడి బాలకృష్ణ చందక శ్రీను కర్రోతు సంతోష్ మండల పృథ్వీరాజ్ కర్రోతు అప్పలరాజు పతివాడ శంకర్ చింతపల్లి శ్రీనివాసు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

జరడలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిభిరం

విశాలాంధ్ర-కురుపాం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు మండలం లోని జరడ సచివాలయం లో నిర్వహించారు. నీలకంఠాపురం పి హెచ్ సి వైద్యధికారి డాక్టర్ నమరసింహారెడ్డి 226 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు, అవసరమైన వారికి మందులు పంపిణీ చేసారు, డాక్టర్ మనోజ్ చిన్నపిల్లల వైద్యనిపుణులు, డాక్టర్ రాజేష్ (ఆర్థోపెటిక్), డాక్టర్ కే.వెంకట హర్ష, ఆప్తాలమిక్ అసిస్టెంట్ శైలజ 54 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు.

మాజీమంత్రి శత్రుచర్ల ఆద్వర్యంలో సత్యమేవ జయతే...

విశాలాంధ్ర-కురుపాం: తెలుగు దేశం పార్టి అదినేత చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా సత్యమేవ జయతే అనే నినాదం తో సత్యం నిలబడాలని ,న్యాయం జరగాలని కోరుతూ మాజీమంత్రి శత్రుచర్ల. విజయరామరాజు ఆద్వర్యంలో శాంతియుత నిరసన గాందేయ మార్గంలో చేపట్టారు. నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ ఆయన రాజమండ్రి సెంటర్ జైలు నందు నిరాహార దీక్ష చేస్తున్నానేపథ్యంలో న్యాయం గెలవాలని నారా భువనేశ్వరి రాజమండ్రిలోనూ నిరసన , యువ నేత శ్రీ నారా లోకేష్ ఢిల్లీలో నిరాహార దీక్ష కు సంఘీభావనిరసన తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ నిరాహార దీక్షలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తోయక జగదీశ్వరి, 5 మండలాల పార్టీ కన్వనర్కకెవి కొండయ్య ,పల్ల రాంబాబు , పాడి.సుధర్శన్,శేఖర్ పాత్రుడు, అక్కేన మధుసూదన్, దొంకాడ రామకృష్ణ ,పొట్నూరు వెంకటనాయుడు, మర్రాపు పురుషోత్తమ, బాబు విజయాంకుశం ,గురాన శ్రీ రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలి : ద్వారపురెడ్డి జగదీష్

పార్వతీపురం: రాష్ట్రంలో రాజ్యాంగబద్ద పరిపాలన జరగడలేదని, దీంతో రాష్ట్రం లో రాష్ట్రపతి పాలన విధించాలని రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, నియోజక వర్గ ఇంచార్జి బోనేల విజయ్ చంద్ర, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు డిమాండ్ చేశారు. సోమవారం కేంద్ర, రాష్ట్ర టీడీపీ పార్టీ పిలుపుమేరకు టీడీపీ అధినేత చంద్రబాబుకు సంఘీభావాన్ని తెలుపుతూ ఆయన గాంధీ జయంతి నాడు జైల్లో, అతనిభార్య భువనేశ్వరి రాజమండ్రిలో చేస్తున్న దీక్షలకు మద్దతుగా పార్వతీపురం నియోజకవర్గ కేంద్రంలో టీడీపీనాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలతో కలిసి దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గాంధీజి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. సైకో జగన్ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గర్భాపు ఉదయభాను, గొట్టాపు వెంకటనాయుడు, బార్నాల సీతారాం, గుంట్రెడ్డి రవికుమార్, దొగ్గ మోహన్, కొల్లి తిరుపతిరావు, పెంకి వేణు గోపాల నాయుడు, రౌతు వేణుగోపాల నాయుడు, బోను దేవిచంద్రమౌళి, కోరాడ నారాయణరావు, సాల హరి, పెంకి పార్వతి, గొట్టాపు గౌరీశ్వరి, గాజాపు మంగమ్మ, బడేగౌరునాయుడు, పెంట సత్యం నాయుడు, బుడితి శ్రీను,శ్రీరాములు, నబ్బాన శ్రీను,గౌరజాన చంద్రమౌళి, టి వెంకటరమణ, కోలాబాబు, ఎస్ భాస్కరరావు, జాగాన రవికుమార్, వంజరాపు గుంపస్వామి, తేలు శేఖర్, కొట్నాన రామక్రిష్ణనాయుడు, భాస్కరరావు,సూర్యనారాయణ, గరికయ్య, జగన్నాథం, సత్యనారాయణ, పారినాయుడు, లక్ష్మణ, బొత్స వెంకట నాయుడు, రెడ్డి సింహాచలం, ఉమా, దాసరి సింహాచలం, బీమశంకర్, శ్రీను తదితర నాయకులు, హాజరయ్యారు.

సాయంత్రం ఐదుగంటల వరకు సత్యగ్రహ దీక్ష

టీడీపి ఇంచార్జి విజయ్ చంద్ర అధ్వర్యంలో సీతానగరం, బలిజిపేట, పార్వతీపురం కొంతమంది నాయకులు వెంకమ్మపేట గోళీల వద్ద ఆయన ఇంటినుండి దీక్షావేదిక వద్దకు నినాదాలుచేస్తూ పాదయాత్ర ద్వారా తరలిరాగా, మాజీ ఎమ్మెల్సీ జగదీష్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, సీనియర్ నేత గర్భాపు ఉదయభాను,టీడీపి పట్టణ, గ్రామీణ అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు అభిమానులు కలసి టీడీపీ కార్యాలయం నుండి బయలుదేరి పాదయాత్రద్వారా దీక్షావేదిక వద్దకు చేరుకున్నారు. టీడీపి అదినేత చంద్రబాబు కష్టకాలంలో గ్రూపులుగా కాకుండా అంతా అంతా కలిసికట్టుగా ఉండాలని పలువురు కోరుతున్నారు.

కళ్ళకు నల్లరిబ్బన్లతో నిరసన

సీతానగరం: మండలం కేంద్రం లోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా టీడీపీ నాయకులు కళ్ళకు నల్ల రిబ్బన్లు కట్టుకొని ఆయనకు నివాళుర్పించారు. టీడీపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ, జైల్లో చంద్రబాబు చేస్తున్న దీక్షకు మద్దతు పలుకుతూ మచ్చలేని చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొల్లి తిరుపతిరావు, రౌతు వేణుగోపాల నాయుడు, పోల సత్యనారాయణ (పిఎస్ఎన్)సాల హరి, బుడితి శ్రీను, నబ్బాన శ్రీను, గరికయ్య, రెడ్డి సింహాచలం, సతీష్ తదితరులు పాల్గొన్నారు.
జనసేన ఆద్వర్యంలో : జాతిపిత మహాత్మాగాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యమే జనసేనలక్ష్యమని తెలిపారు. గాంధీజీ జయంతి సందర్భంగా సీతానగరం మండల కేంద్రంలోగల గాంధీజీ విగ్రహానికి పూల మాలాలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఆయన సేవలను కొనియాడారు.ఈకార్యక్రమంలో శివశంకర్ పోతల, విశ్వేరరావు, గౌరిశంకర్, సాయి కిరణ్, జయశంకర్, సూర్యనారాయణ, ధనుంజయ, బాలు, గణేష్, వెంకటరమణ, హరిచరణ్, స్వామినాయుడు,ఆది, సంతోష్ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

జాతీయ జెండాలతో మాజీ ఎమ్మెల్యే కోళ్ల సంఘీభావం

శృంగవరపుకోట : సెంట్రల్ జైలులో చంద్రబాబు, రాజమండ్రిలో భువనేశ్వరి చేస్తున్న నిరాహారదీక్షకు మద్దతుగా జాతిపిత గాంధీ జయంతి సందర్భంగా జాతీయ జెండాలను పెద్ద ఎత్తున తరలివచ్చిన టీడీపీ మహిళా నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ప్రదర్శించి సంఘీభావం తెలిపారు. గాంధీ పార్కు నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం ఎస్.కోట తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసుకున్న శిబిరంలో 'సత్యమేవ జయతే' నిరాహారదీక్షలో మాజీ ఎమ్మెల్యే, నాయకులు సోమవారం కూర్చున్నారు. ముందుగా శాంతియుత పోరాటానికి ప్రతీకగా నిలిచిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని శృంగవరపుకోట పట్టణంలో ఉన్న గాంధీ పార్క్ వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి మాజీ ఎమ్మెల్యే కోళ్ల నివాళులర్పించారు. అలాగే మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ ఇదే రోజు రాత్రి 7 గంటల నుండి 7:05 వరకూ నియోజకవర్గంలో ఉన్న బూత్ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు గల వివిధ హోదాల్లో ఉన్న అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతీ ఒక్కరూ ఐదు నిమిషాల పాటు ఇళ్లల్లో లైట్లను ఆపివేసి, ఇంటి ముందు కొవ్వొత్తులను వెలిగించి సంఘీభావం తెలపాలని టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు, శ్రేణులకు పిలుపునిచ్చారు. కాగా ఈ రోజు దీక్షలో మాజీ ఎమ్మెల్యేతో పాటుగా ఎస్.కోట జెడ్పీటీసీ అభ్యర్థి భీశెట్టి అరుణ, మాజీ ఎంపీటీసీ గొర్లె కన్నతల్లి, మాజీ వార్డు మెంబెర్ పొట్నూరు ధనలక్ష్మి, పోలిమేర లక్ష్మి, కొట్టాం గ్రామ టీడీపీ తెలుగు మహిళలు రెడ్డి రాధ, రెడ్డి కొండమ్మ, కె.గోపాలపల్లి మూకల శకుంతల, ఎం.కృష్ణవేణి, గవరపాలెం బి.నిర్మల, పెంటకోట రత్నం, లక్ష్మీపురం జీ.వెంకటవరలక్ష్మి కూర్చున్నారు. ఈ సామూహిక రిలే నిరాహార దీక్షలో ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు జీ.ఎస్.నాయుడు, ఉపాధ్యక్షులు సరిపల్లి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా మోకాళ్లపై నిరసన

వేపాడ : టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా మండలం లోని పాటూరు గ్రామంలో విశాఖ అరుకు జాతీయ రహదారికి ఆనుకొని సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. సోమవారం చంద్రబాబుతో మేము సైతం అంటూ మోకాళ్లపై కూర్చుని తమ సంఘీభావం తెలిపారు.నారా భువనేశ్వరి చేపట్టిన నిరాహార దీక్షకు మద్దతుగా సంఘీభావం తెలుపుతూ వేపాడ మండలం టీడీపీ నాయకులు చంద్రబాబు అక్రమ అరెస్టుకు శృంగవరపుకోట నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆదేశాల మేరకు సత్యమేవ జయతే కార్యక్రమంలో భాగంగా చేపట్టిన దీక్షలో 200 మందికి పైగా మహిళలు కార్యకర్తలు దీక్ష చేపట్టారు. ఈ సామూహిక రిలే నిరాహార దీక్షలో మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి, వేపాడ మండలం పార్టీ ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, మండల టీడీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, సర్పంచ్ కొట్యాడ వెంకటలక్ష్మి, ఎంపీటీసీ ద్వారపూడి మంగమ్మ, మండల పార్టీ కార్యదర్శి నిరుజోగి బంగారునాయుడు, పార్టీ సీనియర్ నాయకులు వేచలపు జగ్గీబాబు, చల్లా వెంకటరావు, గుంటపల్లి దేముడునాయుడు, కోన సత్యం,నిరుజోగి అమ్మతల్లినాయుడు,గొర్రిపాటి రాము,డెక్క దేముడు నాయుడు, కార్యకర్తలు, యువత తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రసాద్ ఆధ్వర్యంలో...

శృంగవరపుకోట : అహింసా మార్గంలోనే పోరాడిన యోధుడు మహాత్మాగాంధీ అని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎలమంచిలి ప్రసాద్ అన్నారు. ఎస్.కోటలోని గాంధీబొమ్మ సెంటర్ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి బీజేపీ నేతలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా మాజీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డి సూర్యారావు, మండల పార్టీ అధ్యక్షులు దాశెట్టి దాసరిది, పార్టీ నాయకులు జగన్నాథం పాల్గొన్నారు.

దీక్షకు కరణం శివరామకృష్ణ సంఘీభావం

గజపతినగరం : చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా సోమవారం శాంతి యుతంగా పోరాటానికి ప్రతీక అయిన గాంధీ జయంతి సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు మీద పెట్టిన అక్రమ కేసులు అక్రమ నిర్బంధానికి నిరసనగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ ఆధ్వర్యంలో గజపతి నగరం నియోజకవర్గ తెలుగు మహిళలు నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా నిరాహార దీక్షలు చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచులు లంక పద్మావతి రామలక్ష్మి అరుణ మాజీ సర్పంచ్లు జ్యోతిలక్ష్మి మిత్తిరెడ్డి హైమావతి గంట వెంకటలక్ష్మి మాజీ ఎంపీటీసీ బొత్స లక్ష్మి మాజీ సర్పంచులు లంక చిన్నమ నాయుడు మాజీ ఎంపీటీసీ ఎన్నింటి అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు

నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు భారతి ఆధ్వర్యంలో...

వేపాడ: చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి రాజమండ్రిలో చేస్తున్న దీక్షతో వైసీపీ ప్రభుత్వం పతనం ఖాయమని నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు గుమ్మడి భారతి జోష్యం చెప్పారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రం వేపాడలో టీడీపీ శ్రేణులు సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజకీయ కక్షలతో చంద్రబాబుపై కేసులు పెట్టడం దిగజారుడు తనమన్నారు. దమ్మొంటే గెలుపోటములు ప్రజాక్షేత్రంలో తెల్చుకోవాలి తప్ప కుట్ర రాజకీయాలు ఎంతకాలం సాగవన్నారు. దీక్షలో ఎంపీటీసీ గొంప తులసి, మాజీ సర్పంచులు మంచిన అప్పలసూరి, గొంప మంగమ్మ, గొర్లె నాగరాజు, టీడీపీ నాయకులు చప్ప దేముడు,గుమ్మడి రాంబాబు, కండిపల్లి ఎర్రునాయుడు, గొంప రామకృష్ణ,బీల యర్రోడు,గొంప సత్యం, నాగిరెడ్డి భూషణం, బానాది చంద్రబాబు నాయుడు తదితరులుతో పాటు అధికసంఖ్యలో కార్యకర్తలు, పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో విలువలు లేకుండా పోయాయి

మెంటాడ: సుదీర్ఘ చరిత్ర కలిగియున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబ ునాయుడు ను అక్రమంగా అరెస్టు చేయడం టిడిపి నాయకులు ఖండిస్తూ మండలంలోని ఇప్పలవలస గ్రామంలో సోమవారం అరుకు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గెద్ద అన్నవరం అధ్యక్షతన టిడిపి నాయకులు నిరాహార దీక్ష, నిరసన తెలియజేశారు. ముందుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి గాంధీజీ కలలగన్న స్వరాజ్యం ఇదేనా అంటూ సైకో ముఖ్యమంత్రి కి బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని నినాదాలుచేశారు. కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని కూ కటి వేలుతో ప్రగలించాలని, ఎలాంటి ఆధారాలు లేకుండా అక్రమ అరెస్టులను ఖండిస్తున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బంజే దేవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అసమర్థ పాలన కొనసాగుతుంది. జగన్మోహన్ రెడ్డికి రానున్న రోజుల్లో జైలు తప్పదన్నారు కడిగిన ముత్యము ల చంద్రబాబు నాయుడు బయటకు వస్తారని అన్నారు. కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ గెద్ద పైడిరాజు, పార్టీ అధికార ప్రతినిధి గొర్లె ముసలి నాయుడు, బీసీ సెల్ అధ్యక్షులు రెడ్డి రాజగోపాల్, యువజన నాయకులు రెడ్డి ఎర్రి నాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షులు సిరుపరుపు గురు నాయుడు, సర్పంచులు పెదిరెడ్డి రమేష్ నాయు డు, తాడ్డి తిరుపతి, లోకేష్ యువజన నాయకుడు గెద్ద కాశి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీజీ మార్గం అనుసరణీయం

ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర- శృంగవరపుకోట : మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని ప్రజలకు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పిలుపునిచ్చారు. జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి సందర్భంగా ఎస్.కోట మండల కేంద్రంలోని ఆర్టీసి కాంప్లెక్స్ ఆవరణలో గల గాంధీజీ విగ్రహానికి, మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గాంధీజీ చిత్రపటానికి ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం సాధించడం కోసం ఎన్నో కష్టాలు, అవమానాలు భరించి, అహింసతోనే ప్రపంచాన్ని జయించవచ్చని నిరూపించిన వీరుడు జాతిపిత మహాత్మా గాంధీ అని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎస్.కోట ఎం.పి.పి సండి సోమేశ్వరరావు, వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజు, ఎస్.కోట సర్పంచ్ జి.సంతోషి కుమారి, ఎం.పి.టి.సి దార గిరి, కో-ఆప్షన్ మెంబర్ షేక్ బషీర్, వార్డు మెంబర్ యలమంచిలి అప్పారావు, మాజీ సర్పంచులు బుజ్జి, ఆలుగుబిల్లి వెంకటరావు, నాయకులు సూరి అప్పారావు, మోపాడ శ్రీను, వెంకటరమణ, శేఖర్ పాల్గొన్నారు.

జాతిపిత జయంతి వేడుకలలో ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి : స్వాతంత్ర్య సమర యోధుడు జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి పురస్కరించుకొని సోమవారం పట్టణంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జాతిపిత దేశానికి చేసిన సేవలను స్మరిస్తూ ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ మహాత్మా గాంధీ ప్రపంచానికి అహింసా, సత్యాగ్రహ సిద్ధాంతాలను అందించిన మహనీయుడు,స్వాతంత్ర్య సమరయోధుడు అని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు,బుడా ప్రతినిధి ఇంటి గోపాలరావు, వార్డు కౌన్సిలర్లు,వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చీపురుపల్లి : చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొని అనంతరం చీపురుపల్లి పట్టణంలో గాంధీ జంక్షన్ లో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి గణ నివాళ్ళర్పించిన చీపురుపల్లి మండల జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, మండల పార్టీ అధ్యక్షులు ఇప్పిలి అనంతం, మార్కెట్ కమిటీ చైర్మన్ దన్నాన జనార్దన్, యువనాయకులు బెల్లాన వంశీకృష్ణ, సర్పంచ్ మంగళగిరి సుధారాణి ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి మండల జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, మండల పార్టీ అధ్యక్షులు ఇప్పిలి అనంతం, విజయనగరం జిల్లా పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ దన్నాన జనార్దన్, యువనాయకులు బెల్లాన వంశీకృష్ణ, సర్పంచ్ మంగళగిరి సుధారాణి శ్రీనివాసరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పతివాడ రాజారావు, ఐటిఅర్డీ అన్నపూర్ణ దేవి, ఎంపీటీసీలు కోరుకొండ దాలయ్య, గెరిడీ రామదాసు, ముళ్ళ పైడిరాజు, కోసిరెడ్డి రమణ, కంది అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

సత్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : సత్యా విద్యాసంస్థలయిన సత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ , సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల ఎన్ సి సి విభాగము ఆధ్వర్యంలో 25-9- 2023 సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ రెండు వరకు వారం రోజులు పాటు గాంధీ జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛత హై సేవ లో ప్రతిరోజు కార్యక్ర మాలను నిర్వహించారు దీనిలో భాగంగా సోమవారం కళాశాలలో గాంధీ జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 2 వ ఆంధ్ర గర్ల్స్ ఎన్ సి సి బెటాలియన్, విజయనగరం, కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ గోపెందర్, ఎస్ ఎం, పి ఎ స్టాఫ్ విచ్చేశారు. ముందుగా మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి బాపూజీకి ఘన నివాళులు అర్పించారు. ఎన్సిసి విభాగము విద్యార్థులు గాంధీ కి సంబంధించిన పాటలను ఆలపించారు. కార్యక్రమంలో కళాశాల సంచాలకులు డాక్టర్ మజ్జి శశి భూషణ రావు మాట్లాడుతూ విద్యార్థులు గాంధీజీ వంటి మహాత్ముల బాటలో నడిచి వారి ఆశయాలను ముందుకు తీసుకొని వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి సాయి దేవ మణి, ఎన్సిసి ఆఫీసర్లు కెప్టెన్ ఎం సత్యవేణి, . వరలక్ష్మి, ఎం ఉదయ్ కిరణ్, కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు సతీష్, బి సూరపు నాయుడు, సత్యనారాయణ ఎన్సిసికెడేట్స్ అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని బాపూజీకి ఘనంగా నివాళులర్పించారు.

చీపురుపల్లి : జాతిపిత మహాత్మా గాంధీ జయంతి మరియు లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఏర్పాటు చేయడం జరిగింది. చీపురుపల్లి జి.అగ్రహారం ఎంపీయూపీ పాఠశాల ఆవరణలో ఆశయ సేవా సంస్థ మరియు ఆశయ రూరల్ లైబ్రరీ వారి ఆధ్వర్యంలో మొబైల్ బైక్ లైబ్రరీ పర్యటన ద్వారా విద్యార్థులకు పుస్తక పఠనం పెంపొందించడం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ కార్యక్రమాం చేయడం జరిగింది. ఈ మొబైల్ లైబ్రరీ ప్రారంభించి నేటికి 3 సంవత్సరాలు పూర్తయింది ఇంతవరకు 101 గ్రామాల్లో పర్యటన జరిగింది మొబైల్ లైబ్రరీ ద్వారా 18050 మంది విద్యార్థులు ఉపయోగించుకున్నారు అని అలాగే ఇప్పటి వరకు 1500 కిలోమీటర్ల ప్రయాణం చేయడం. జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డోల నాగరాజు, అచ్చెన్నాయుడు మాట్లాడారు. మొబైల్ లైబ్రరీ పుస్తక పఠనం పై ఉద్యమం రూపంలో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్, శ్రీను, విద్యార్థులు పాల్గొన్నారు.

గాంధీజీ వేషధారణలు, నాటికలతో అలరించిన డా. వరలక్ష్మి స్కూల్ విద్యార్థులు

శృంగవరపుకోట: భారత జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా మండలం లోని డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన వేషధారణలు, నాటికలతో అలరించారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేటి తరానికి మన స్వాతంత్రోద్యమ నాయకుల గురించి సరైన అవగాహన కల్పించాలన్న పాఠశాల వ్యవస్థాపకులు డాక్టర్ వరలక్ష్మి సూచన మేరకు పాఠశాల ప్రిన్సిపాల్ కండిపల్లి రమేష్, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ రకాల సాంస్కృతి కార్యక్రమాలు, నాటికలు, వేషధారణతో గాంధీజీ ఆయుధాలు అహింసా, సత్యాగ్రహం గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు సరైన సమయపాలన, పరిసరాల పరిశుభ్రత, మంచి నడవడిక, విలువలతో కూడిన విద్యను నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.





సీతానగరం: మండలంలోని 35గ్రామపంచాయతీలలో, వాడలా, విద్యా సంస్థలలోని,ప్రభుత్వ కార్యాలయాలలో జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతి కార్యక్రమాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. గాంధీవిగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి స్వాతంత్ర్యం తేవడంలో అయన అనుసరించిన అహింసా మార్గం, సత్యం, ధర్మం, శాంతియుత నిరసన దీక్షలు, సత్యాగ్రహం తదితర కార్యక్రమాలు చరిత్రలో శాశ్వతంగా ఉంటాయని కొనియాడారు. ప్రపంచంలో భారతదేశం శాంతి,అహింస, సత్యము, ధర్మము నాలుగు సూత్రాలకు నిలయమని ఆయన ఆచరించిన సిద్ధాంతాలు శాశ్వతమని తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో, పెదబోగిలి సచివాలయం, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, లచ్చయ్యపేట, కాసాపేట, అంటిపేట, చెల్లంనాయుడువలస, గుచ్చిమి, మరిపివలస, గాదెలవలస, కొత్త వలస, గెద్దలుప్పి కూడలి తదితర చోట్ల గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ నీలకంఠం, ఏఎస్ఐ శ్రీనివాసరావు, సిబ్బంది రామకృష్ణ, సోమేసు, సుజాత తదితరులు నివాళుర్పించారు.సీతానగరం మండల కేంద్రంలో సర్పంచ్ తేరేజమ్మ,ఎంపీటీసీలు బురిడి సూర్యనారాయణ, ఎస్ కిరణ్, ఉప సర్పంచ్ అరవింద్, ఆర్యవైశ్య సంఘం నాయకులు మమ్మంల విశ్వేశ్వరరావు, సత్యనారాయణ, ఆ.శ్రీనివాసరావు, గోవింద్, లక్ష్మణరావు,గణేష్, రాజు, అప్పారావు, నాయుడు వెంకన్న, రామారావు, ఈఓ వెంకటరావు, కార్యదర్శి సుధారాణి,సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. లచ్చయ్యపేటలో జెడ్పీటీసీ బాబ్జి సర్పంచ్ కృష్ణ, ఎంపిటిసి సింహాచలం, విగ్రహాలదాత బత్తుల శ్రీరాములు నాయుడు, మాజీ సర్పంచ్ గుంపస్వామి తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ దాసరి త్రినాథ్, కొత్తవలసలో సర్పంచ్ రెడ్డి అనిత అప్పల నాయుడు, గుచ్చిమిలో సర్పంచ్ ధనం, ఉప సర్పంచ్ వెంకట రమణమూర్తి, ఎంపిటిసి జగదీష్ లు పాల్గొని నివాళుర్పించారు. ఇదిలా ఉండగా పలు గ్రామాలలో సర్పంచుల అధ్యక్షతన ఉపాధి హామీ పథకం గ్రామ సభలు కూడా నిర్వహించినట్లు ఎంపిడిఓ ప్రసాద్, సహాయ ప్రోగ్రాం అధికారి భానులు తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా అధికారుల అదేశాలు సూచనలు మేరకు అన్ని సచివాలయంలలో, గ్రామ పంచాయతీల్లో గాంధీజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించామని ఎంపిడిఓ ప్రసాద్ తెలిపారు.

పెరుమాలిలో జాతిపితకు ఘన నివాళి

తెర్లాం: తెర్లాం మండలం పెరుమాళి గ్రామంలో గాంధీ జయంతి సందర్భంగా పాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తమ్మిన బెనర్జీ పాత్రుడు ఆధ్వర్యంలో తిరుమల గ్రామాల బస్సు సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముప్పిడి రమణమూర్తిను ఘనంగా సన్మానించారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

గజపతినగరం: గజపతినగరం సచివాలయం ఆవరణలో సోమవారం గాంధీ జయంతి పురస్కరించుకొని గజపతినగరం ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక జడ్పిటిసి గార తౌడు లు గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం 22 మంది పారిశుధ్య కార్మికులకు సాలువులు కప్పి ఐదు కిలోల బియ్యం అందజేసి సత్కరించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరవ కొండమ్మ ఉప సర్పంచ్ కర్రి రాము నాయుడు ఎంపీటీసీ కర్రి కళావతి పంచాయతీ ఈవో మంత్రి రమణ తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాలను అనుసరిద్దాం

మెంటాడ : మండలకేంద్రమైన మెంటాడ గ్రంథాలయం లో సోమవారం మహాత్మా గాంధీ జయింతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాఖా గ్రంథాలయం అధికారి మరడాన త్రినాధరావు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ చేసిన కృషి అభినందనీయమని ఆయన అన్నారు.గాంధీజీ చేపట్టిన అహింస విధానం ద్వారా తెల్లదొరలు నుండి విముక్తి లభించిందన్నారు.గాంధీజీ అనుసరించిన ఆశయాలను అలవర్చుకోవాలి దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు, గంగ్రేటి అప్పారావు,మీసాలు అప్పలనాయుడు,గోవింద, నాగరాజు లతో పాటు పాఠకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహావిష్కరణ

గజపతినగరం: గజపతినగరం లో బిజెపి కార్యాలయం ఆవరణలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ సంఘం అధ్యక్షులు పూసర్ల మోహన్ ఆరిశెట్టి రమేష్ ఆధ్వర్యంలో నూతన గాంధీ విగ్రహ ఆవిష్కరణ చేశారు గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరణ చేపట్టామని తెలిపారు బిజెపి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర ఈశ్వరరావు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహాత్ముని స్మరించుకోవడం ఆనందదాయకమని అన్నారు కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు అరిసెట్టి ఏడుకొం డలు మండపాక భారతి, ఆర్య వైశ్యులు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మిపురం : మహాత్మా గాంధీ 154 జయంతి ని పురస్కరించుకొని వర్తక సంఘ అధ్యక్షులు విష్ణుబాబు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా సర్పంచ్, వైస్ ఎంపీపీ, వైస్ సర్పంచ్, మాజీ సర్పంచ్, వైశ్య సంఘ అధ్యక్షులు, కాపు సంఘ గౌరవ అధ్యక్షులు, బిఎల్ గారు, వ్యాపారస్తులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు, మరియు గుమ్మలక్ష్మీ పురం గ్రామ సచివాలయం వద్ద మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం ఉపాధి హామీ గ్రామసభ సమావేశంలో పాల్గొనడం జరిగింది, పంచాయతీ కార్యదర్శి కిషోర్ గారి ఆధ్వర్యంలో ఉపాధి హామీ సిబ్బంది లావణ్య గారు, మేటు కంచి కామాక్షి, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

మక్కువ: మక్కువ మండలంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా.. టిడిపి నాయకులు జాతిపిత మహాత్మా గాంధీజీకి పూలమాలే వేసి ఘనంగా నివాళులర్పించారు. అహింస అనే ఆయుధంతో ఆంగ్లేయులను తరిమికొట్టిన సమరయోధుడు, యావత్ ప్రపంచానికే స్ఫూర్తి ప్రదాత, శాంతి, అహింసలే తన ఆయుధాలుగా బానిస సంకెళ్ల నుంచి భరతమాతకు విముక్తి కల్పించిన జాతిపిత జయంతి సందర్భంగా ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గుల్ల వేణుగోపాల్ నాయుడు. టిడిపి సీనియర్ నాయకడు మామిడి ప్రసాద్ నాయుడు నాయుడు చింతల తవిటి నాయుడు డాక్టర్ మల్లేశ్వరరావు గొంగాడ భూషణ్ రావు బొంగు అప్పలనాయుడు ఇతర కార్యకర్తలు ఈ 154 వ మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు.

కురుపాం: మహాత్మాగాంధీ జయంతి వేడుకలు మండలం లో పలు చోట్ల ఘనంగా నిర్వహించారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం లో సరస్వతి విద్యానికేతన్ ఆద్వర్యంలో గాంధీజీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు ,ఏపిల్స్ ను డాక్టర్ ఆశాలత చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ఎన్.శ్రీనివాస్ ,వి.శ్రీనివాస్ ,ఐసిటిసి కౌన్సిలర్ మోహన్,ప్రిన్సిపాల్ రామారావు ,ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు టి.శంకర్రావు గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ,తూర్పుముఠాలో ట్రైబల్ రైట్స్‌ఫోరంనాయకులు ఐ.రామకృష్ణ ఆద్వర్యంలో నీలకంఠపురం సర్పంచ్ ఎ.మన్మధ రావు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన ఉద్యోగులు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గాంధీ విగ్రహానికి ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ నాయకులు బి వి రమణ, బి ఈశ్వరరావు మాట్లాడుతూసర్వ శిక్ష అభియాన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్, ఉద్యోగ భ్రత కల్పిస్తామన్న వైయస్ జగన్మోహన్ రెడ్డి హామీ నేటికీ అమలు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గత పిఆర్సి నేపథ్యంలో పెరిగిన జీతాలను కూడా సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న వివిధ కేటగిరీల ఉద్యోగులకు చెల్లించడం లేదని విమర్శించారు. సర్వ శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ ఉద్యోగ విరమణ సదుపాయాలు కల్పించాలని, ఉద్యోగులకు 10 లక్షలు ఉద్యోగ విరమణ పరిహారం, మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 20 లక్షలు పరిహారం చెల్లించాలని, ప్రతినెల ఒకటో తారీఖున జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై ఇప్పటికే అనేక దఫాలుగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టామని అయినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేదని అందువలన ఈరోజు గాంధీ జయంతి సందర్భంగా పార్వతీపురం జిల్లా కేంద్రంలోని నాలుగు రోడ్ల జంక్షన్ లో గల గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి నిరసన వ్యక్తం చేశామని తెలిపారు. ఇప్పటికైనా సర్వ శిక్ష అభియాన్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు వై గౌరమ్మ, పీ క్రాంతి కుమార్, ఎం కాంచన సిఐటియూ నాయకులు గొర్లి వెంకటరమణ, పి సన్యాసిరావు పాల్గొన్నారు.

జిల్లా వ్యవసాయ అధికారి ఈ క్రాప్ పంట నమోదు పరిశీలన

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో సోమవారం జిల్లా వ్యవసాయ అధికారి వీటీ రామారావు తెర్లాం, వెంకంపేట ,కుమ్మరిపేట గ్రామం లో ప్రత్తి పంట ఈ క్రాప్ పంట నమోదు పరిశీలించారు. తరువాత మాట్లాడుతూ అందరూ రైతులు తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేసుకోవాలి మరియు ఈకేవైసి కూడా తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బొబ్బిలి ఏడీఏ శ్యామ్ సుందర్, ఏఓ సునీల్ కుమార్, బొబ్బిలి టెక్నికల్ ఏఓ అమర శివ, ఎమ్ ఆర్ అగ్రహారం వీఏఏ గీతామాధురి , నెమలాం విఏఏ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

నేడు అంటిపేటలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-సీతానగరం:మండలంలోని మంగళవారంనాడు అంటిపేట గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహిస్తున్నట్లు తహాశీల్దార్ ఎన్వీ రమణ,ఎంపిడిఓ ప్రసాద్, సీతానగరంవైద్యులు శిరీష,ఉషారాణిలు తెలిపారు. సచివాలయంలో జే ఏ ఎస్ పై అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రజలు, రోగులు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక పి హెచ్ సి వైద్యులతో పాటు ఇద్దరు స్పెషలిస్టు వైద్యులు విశాఖ కేజీహెచ్ ఆసుపత్రి నుంచి విచ్చేసి తనిఖీలు చేస్తారని తెలిపారు.ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కోసం నిర్వహిస్తున్న ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రత్యేక వైద్య నిపుణులు విచ్చేసి తనిఖీలు నిర్వహించి మందులు ఇస్తారని తెలిపారు.జిల్లా అధికారులు కూడా పాల్గొని పర్యవేక్షణ చేస్తారని తెలిపారు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ వెంకటనాయుడు, ఎంపిటిసి తిరుపతి రావు, మాజీ జెడ్పీటీసీ కృష్ణంనాయుడు, సెక్రెటరీ శశిభూషణరావు,సచివాలయం సిబ్బంది, వైద్య సిబ్బంది, వాలంటీర్లు, ఆశా కార్యకర్తలు ,గ్రామస్తులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఆదివారం గాంధీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

నేడు ఎంపిడిఓగా కృష్ణ మహేష్ రెడ్డి బాధ్యతలు స్వీకారం

విశాలాంధ్ర, సీతానగరం: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కృష్ణ మహేష్ రెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టనున్నారు. కడపజిల్లాకు చెందిన మహేష్ రెడ్డి గ్రూప్-1అధికారిగా ఎన్నికై సీతానగరం ఎంపిడిఒగా జాయిన్ అయిన సంగతి తెలిసిందే.కొన్నినెలలు పాటు ఇక్కడ ఎంపిడిఒగా పనిచేసి ఆరునెలలు శిక్షణకు వెళ్ళారు. శిక్షణ పూర్తయినందున అయన తిరిగి నేడు బాధ్యతలు చేపట్టనున్నారని, ఆయన స్థానంలో గత ఆరునెలలుగా ఎంపిడిఓగా విధులు నిర్వహించిన ఎం ఎల్ ఎన్ ప్రసాద్ ఇకనుండి మండల పరిషత్ పరిపాలనఅధికారిగా యధావిధిగా పనిచేయనున్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలి : ఎస్సై లావణ్య

విశాలాంధ్ర-కొమరాడ : చట్టాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలి ఎస్సై లావణ్య ప్రతి విద్యార్థికు చట్టాలపై అవగాహన ఉండాలంటూ సోమవారం కె జి.బి.వి విద్యార్థులతో దిశ ఎస్సై లావణ్య చట్టాలపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎస్సై లావణ్య మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఉన్నంత చదువులు చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని చెడు అలవాటులకు దూరంగా ఉండాలంటూ విద్యార్థులకు ఇదే కీలక దర్శని ప్రతి ఒక్క విద్యార్థికు చట్టాలపై తప్పనిసరిగా అవగాహన ఉండాలని విద్యార్థులకు ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో కొమరాడ పోలీస్ స్టేషన్ సిబ్బంది రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.

మండల కన్వీనర్ గౌరీశంకర్ కు అభినందనలు

విశాలాంధ్ర-కురుపాం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రెండో సారి కురుపాం మండల కన్వీనర్ గా మొండెంఖల్ సర్పంచ్ ఇంటికుప్పల గౌరీశంకర్ ను మండల కన్వీనర్ గా నియమించిన సందర్భంగా తూర్పు ముఠా లో ప్రజాప్రతినిధులు సోమవారం శన్మనించీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా మండల కన్వీనర్ గౌరీశంకర్ మాట్లాడుతూ పార్టీ భలోపేతానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆనిమి.ఇందిరా కుమారి ,వైస్ ఎంపీపీ బి.అన్నాజీరావు, ఎంపీటీసీ విద్యారాణి, సర్పంచ్ లు మన్మధ రావు ,గోపాల్ ,నాయకులు రామకృష్ణ ,సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆప్తాలమిక్ అదికారి నగేష్ రెడ్డి కి గాయాలు

విశాలాంధ్ర-కురుపాం: కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రం లో ఆప్తాలమిక్ అదికారి గా పనిచేస్తున్న జీరు. నగేష్ రెడ్డి కారు ప్రమాదం లో తీవ్ర గాయాలయ్యాయి.ఆయన ను పార్వతీ పురం మన్యం జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు నీలకంఠా పురం విద్యార్థి

విశాలాంధ్ర-కురుపాం: రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు మండలంలోని నీలకంఠాపురం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి తిమ్మక దీపక్ ఎంపికైనట్లు వ్యాయమ ఉపాధ్యాయులు పత్తిక చంద్రమోహన్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల ఉమ్మడి జిల్లా సీతానగరంలో జరిగిన అండర్-17 వాలీబాల్ లో ఈ విద్యార్థి గెలిచాడని దీంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈనెల 6,7,8తేదీల్లో గుంటూరు జిల్లా పలనాడులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలు లో పాల్గొనున్నట్లు తెలిపారు. విద్యార్థి దీపక్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆరిక గోవిందరావు, వార్డెన్ మల్లేశ్వరరావు, ఉపాధ్యాయులు కృష్ణారావు, తిరుపతి అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

పేదలకు నిత్యవసరాలు పంపిణీ

విశాలాంధ్ర-జామి: మండలంలోని విజినిగిరి గ్రామంలో విజినిగిరి హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలైన 20 మందికి నిత్యవసర వస్తువులను అందజేశారు. గ్రామంలోని రామాలయం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా వృద్దులు, ఒంటరి మహిళలుగా ఉన్న 20 మందికి అసోసియేషన్ సభ్యులు ఈ నిత్యవసరాలను అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు కే.సన్యాసినాయుడు మాట్లాడుతూ త్వరలో సేవలను గ్రామస్తులకు అందించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమం లో ఆర్గనైజింగ్ సెక్రటరీ కిలారి శ్రీనివాసరావు, సభ్యులు బి. నారాయణ రావు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి : గాంధీ విగ్రహానికి వినతి

విశాలాంధ్ర-వేపాడ: కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని సర్వశిక్ష ఉద్యోగులు భారత దేశ జాతిపిత గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన తెలియజేశారు. సోమవారం శృంగవరపుకోట నియోజకవర్గ కేంద్రంలో గల ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో గాంధీ విగ్రహం దగ్గర ధర్నా నిర్వహించారు. ఎస్కోట నియోజకవర్గంలోని 5 మండలాల కాంట్రాక్టు ఔట్సోర్సింగ్, పార్ట్ టైం ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎన్నాళ్ళీనిర్భంధాలు ?

సేవ్ జర్నలిజం సభలో పాత్రికేయుల నిరసన గొంతు.

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నేరమే అధికారమైతే ఊరక కూర్చున్న ప్రతివాడూ నేరస్థుడే అన్నట్టుగా ఉంది రాష్ట్ర ప్రభుత్వ పనితీరు. ఫోర్త్ఎస్టేట్ గా చెప్పుకునే ప్రెస్ మీడియా రంగానికి ఏనాడో చెదలు పట్టి శిధిలావస్థకు చేరింది. ఐజెయు పిలుపు ఈమేరకు సోమవారం జిల్లాఏపియుడబ్ల్యుజె నాయకులు "సేవ్ జర్నలిజం దే" కార్యక్రమాన్ని స్థానిక ప్రెస్క్లబ్లో నిర్వహించింది. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో నానాటికీ పాత్రికేయవృత్తికి రక్షణ లేకుండా పోతుందని అనేక ఆంక్షలు...ఉత్తర్వులతో జర్నలిస్టుల సంక్షేమాలను తుంగలోతొక్కి సమాచార శాఖను భ్రష్టుపట్టిస్తూ ప్రభుత్వం వారి వందిమాగదుల్లా వాడుకుంటున్నాదని ఆందోళనవ్యక్తం చేశారు. కనీస ముఖ్యమంత్రి పర్యటనకు కూడా ప్రభుత్వ గుర్తింపు కార్డులున్న పాత్రికేయులకు అనుమతి ఉండటం లేదని..సరికదా ప్రభుత్వ రాయితీలను ఏదో మార్గంలో తూట్లు పొడిచేందుకు కొత్త మార్గదర్శక సూత్రాలను తీసుకొస్తున్నారని విమర్శించారు.కనీస హక్కులు కూడా లేకుండా పాత్రికేయులమీద మాసిక, భౌతికదాడులకు పాల్పడుతున్నారని విచారం వ్యక్తం చేశారు.సోషల్ మీడియా కూడా బాగా పెరిగిందని యూట్యూబ్ ఛానళ్ళ డిజిటల్ మీడియా ప్రాధాన్యత సంతరించుకున్న నేపథ్యంలో రాసే వార్తలు సైతం విశ్వసనీయత, ప్రజాప్రయోజనాలు గీటురాయిగా ఉండాలన్నారు.ప్రభుత్వ స్థలాల మంజూరు విషయంలో కూడా లేనిపోని ఆంక్షలు తీసుకువస్తున్నారని కనీసం అక్రిడేషన్లు ఎలా నిలిపివేయాలన్న ఆలోచనే తప్ప వాటికి పాత్రికేయులకు మంజూరుచేయాలన్న తలంపేదని ఆరోపించారు. ఈదశలో ప్రతి పాత్రికేయుడు తమ విశ్వసనీయతను కోల్పోకుండా విలువలతో కూడిన జర్నలిజం బాటలో నడిచి తమ హక్కులను కాపాడుకునేందుకు ఐక్యతతో ముందుకు వెళ్ళాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పి.ఎస్.ఎస్.వి ప్రసాద్, సీనియర్ పాత్రికేయులు ఎలిశెట్టి సురేష్, గాలిదేవర వర ప్రసాద్, మహాపాత్ర, ఎమ్మెస్ ఎన్ రాజు, గోట్టాపు తిరునాధ, ఎం.విజయభాస్కర్, పంచాది అప్పారావు, సముద్రాల నాగరాజు,బి.డేవిడ్ రాజు, కె.జె.శర్మ. లక్ష్మణరావు, భరద్వాజ చక్రవర్తి, లింగాల నర్సింగరావు తదితరులు ప్రసంగించారు. అనంతరం గాంధీ జంయతి సందర్భంగా మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు

ఏపియుడబ్ల్యూజె ఆధ్వర్యంలో సేవ్ జర్నలిజం దే

బెలగాం : ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఎపియుడబ్ల్యూజె) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పార్వతీపురం మన్యం జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో సేవ్ జర్నలిజం దే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గాంధీజీ విగ్రహానికికు వినతి పత్రం అందజేశారు. సోమవారం పార్వతీపురంలోని జర్నలిస్టులంతా కలసి ఎపియుడబ్ల్యూజె జాతీయ కౌన్సిల్ సభ్యులు గంగి శ్రీనివాస రావు, జిల్లా కన్వీనర్ అల్లువాడ కిషోర్, సీనియర్ పాత్రికేయులు సత్యనారాయణ పాణిగ్రాహి, ఆర్గనైజర్ సెక్రెటరీ బత్తుల రాజశేఖర్ పిలుపు మేరకు జర్నలిస్టులు ఎమ్మార్వో కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహం వద్ద ప్రింట్ మీడియా అండ్ ఎలక్ట్రికల్ మీడియా మిత్రులు పాల్గొని సేవ్ జర్నలిజం అంటూ నినాదాలు చేశారు .అనంతరం సభ్యులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ కృషివల్లే భారతదేశానికి స్వతంత్రం వచ్చిందని ఆయన చేసిన పోరాటాలను మనస్పూర్తితో ముందుకు తీసుకుని వెళ్లాలని కొనియాడారు. ఈ సందర్భంగా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను, దౌర్జన్యాలను అరికట్టాలని నినాదాలు చేశారు. జర్నలిస్టులకు భద్రత కల్పించాలని కోరుతూ మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అర్హులైన జర్నలిస్టులకు ఇల్లు స్థలాలు మంజూరు చేయాలని అర్హులైన ప్రతిఒక్కరికి అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని, కరోనా వల్ల మృతి చెందిన జర్నలిస్టులకు ఎక్స్ గ్రేషియా ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ప్రతి ఒక్క జర్నలిస్టుకు భీమా, పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు గోపాల్, ఆర్ఎస్ఎస్ మూర్తి, ఎంపి భగవాన్ దాస్, సాలాపు అనంతరావు, సత్యానంద్, రవి, ఎస్. నూకరాజు, చింతాడ వేణు, అల్ల దివాని, ఎస్ఎస్ నాయుడు, రామకృష్ణ, బోను గౌరీ, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పాకా రాజారావు ఆదర్శ ప్రాయుడు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: దళితరత్న 'డాక్టర్ పాకా. రాజారావు ఎస్సి, ఎస్టీ కులస్థుల సంక్షామానికి నిరంతరం కృషిచేసి అందరికి ఆదర్శ ప్రాయంగా నిలిచారని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి "జీవబందు" లోగిశ. రామకృష్ణ అన్నారు. సోమవారం రింగరోడ్డులోని పాకా. రాజారావు విగ్రహం వద్ద ఆయన 9వ వర్ధంతిని జిల్లా మాలమహానాడు ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ముఖ్య అతిధిగా విచ్చేసిన మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవబందులోగిశ. రామకృష్ణ మాట్లాడుతూ ఎస్సి, ఎస్టీ అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన ఋణాలు, రాయితీలు,భూములు కోసం నిరంతరం పోరాటం చేసేవరన్నారు. అంబేద్కర్ జంక్షన్ లోని అంబేద్కర్ భవన నిర్మాణానికి విగ్రహం, స్థలం మంజూరు కోసం బొంగవీధి 6వ వార్డు కౌన్సలర్ గా కౌన్సల్ లో అప్పటి మున్సిపల్ చైర్ పర్సన్ సునీల్ గజపతి తో పోరాడి మంజూరు చేయించారన్నారు. బొంగవీధి లో ప్రాధమిక ప్రభుత్వ పాఠశాల నిర్మాణనికి తన సొంత ఇంటి స్థలాన్ని దానంగా పాఠశాలకు ఇచ్చి వేసిరన్నారు. అంతేగాక జిల్లాలో సుమారు 200 అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటుకు సహకారం అందించారన్నారు. అలాగే గరివిడి డిగ్రీ కళాశాల చరిత్ర శాఖ ప్రొఫేసర్గా వందలమంది విద్యార్థిని విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పి వారిని ఉన్నత ఉద్యోగాలలో చేర దానికి తోడ్పాటు అందించారన్నారు. ఎస్సి, ఎస్టీ విద్యార్థులుకు ఉచితంగా హాస్టల్ నడిపి వారికి విద్యధానం చేసిన మహానుభావుడు అన్నారు. అంతేకాక భారతీయ జనతా పార్టీ తరుపున జనరల్ సీట్లో ఎంపి గా పోటీ చేసి 30,000 ఓట్లు తెచ్చుకున్న తొలి ఎస్సి నాయకుడిగా కీర్తి గడించారు. రాజాం ఎమ్మెల్యే గా రెండుసార్లు పోటీచేశారన్నారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక అధ్యక్షుడు మద్దెల. సోంబాబు, ఎస్సి ఉద్యోగుల సంఘం నాయకుడు సబ్బవరపు. రఘు, బి.గురవయ్య, మాల మహానాడు నాయకుడు కోరాడ. సత్యనారా యణ, ఎద్దు. మనోహర్, ఉప్పాడ. పైడితల్లి, బోనెల. దుర్గాప్రసాద్, టొంపల. చిరంజీవి, సిమ్మల. నాగేశ్వరావు, పొట్నూరు. గణేష్, గుడివాడ. ఈశ్వరరావు, పాకా. రాజారావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు, హెచ్ఓడి, డిడిఓలకు, పెన్షనర్లకు ఉపమోగపడే ఉద్యోగ కరదీపిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం ఎన్జీవో హెూం లో జరిగిన సమావేశంలో ఉద్యోగులకు, హెచ్ఓడి, డిడిఓలకు, పెన్షనర్లకు ఎంతో ఉపయోగకరంగా ఉండే ఉద్యోగ కరదీపికను ఆవిష్కరించారు. మూల బిన్నిడి జిపి స్కూల్ ఉపాధ్యాయులు బోనేల సత్య కుమార్ సంజీవి సంకలనం చేసి అనువాదం చేసి ఉద్యోగుల అవసరాలు ఉద్యోగులకు అవసరమైన అన్ని రకాల సర్వీస్ రూల్స్ ను జీవోలను తెలుగులో అనువదించి పొందుపరిచారు. ఈ ఉద్యోగ కరదీపిక ను పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావు, పార్వతీపురం డిఆర్ఓ జె. వెంకటరావు, ఎపి ఎన్జీవో పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు జివిఆర్ఎస్ కిషోర్, కొమరాడ ఎంఈఓ జె. నారాయణస్వామి, డిస్ట్రిక్ట్ ట్రెజరీ ఆఫీసర్ పార్వతీపురం ఎటిఓ ఎ. మన్మధరావు, డిస్ట్రిక్ట్ ఆడిట్ ఆఫీసర్ పార్వతీపురం మన్యం జిల్లా కె.జగన్నాధరావు చేతుల మీదుగా ఉద్యోగుల ఉద్యోగ దీపిక ఆవిష్కరణ చేశారు. సమావేశానికి హాజరైన పార్వతీపురం డిఆర్ఓ. జె. వెంకటరావు మాట్లాడుతూ ఉద్యోగులు, వారి సర్వీసుకు సంబంధించిన అన్ని విషయాలను తెలుసుకోవలసిన అవసరం ఉందని, వారికి సంబంధించిన సర్వీసు, జీత భత్యాలకు సంబంధించిన విషయాలన్నీ కూడా సంజీవి మాస్టారు రాసిన ఉద్యోగ దీపికలో ప్రచురించ బద్దాయని, ముఖ్యఅతిథి ఎమ్మెల్యే జోగారావు మాట్లాడుతూ ఉద్యోగులందరూ నిబద్ధతతో పనిచేస్తు న్నారని, వారి పట్ల ప్రభుత్వం ఎప్పుడూ సానుకూలంగా ఉంటుందని, సంజీవి మాస్టారు రాసిన ఉద్యోగ కరదీపిక అన్ని వర్గాల వారికి ఉపయోగపడుతుందని తెలిపారు. కరదీపిక రచయిత సంజీవి మాస్టారు మాట్లాడుతూ భవిష్యత్తులో రాబోయే జీవోలను కూడా పొందుపరిచి ఎప్పటికప్పుడు రివైజ్డ్ ఎడిషన్ లను కూడా తయారు తెలిపారు. త్వరలో పెన్షనర్ దీపిక అనే పుస్తకాన్ని కూడా రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సమాచారం నిమిత్తం ప్రచురణ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అనేకమంది పుర ప్రముఖులు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో నందబలగ సచివాలయం సోమవారం పార్టీలకతీతంగా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు గారు అన్నారు. సోమవారం తెర్లాం మండలంలోని నందబలగ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే శంబంగికి గ్రామ ప్రజలంతా ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రతీ ఇంటిఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వ పథకాలు అమలుపై అరా తీశారు. ప్రతీ గడపలో సమస్యలు అడిగి తెలుసు కున్నారు. ఎమ్మెల్యే సోదరులు శంబంగి వేణుగోపాలనాయుడు, ఎంపీపీ ప్రతినిధి నర్సుపల్లి బాబ్జిరావు,ఎఎంసి చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ చెపేన సత్యనారాయణ, వైస్ ఎంపీపీ ప్రతినిధి పెనుమత్స అప్పలరాజు,సర్పంచ్ పైడితల్లి,వైస్ సర్పంచ్ గుల్లిపల్లి శ్రీనివాసరావు,తెర్లాం మండల పార్టీ అధ్యక్షుడు తెంటు సత్యం నాయుడు,వైసీపీ నాయకులు యర్ర రామినాయుడు, బొమ్మి తిరుపతి,వివిధ గ్రామ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ జేడీ లక్ష్మీనారాయణ ను కలిసిన సావిత్రి బాయ్ పూలే మహిళా సంక్షేమ సంఘం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సోమవారం వై జంక్షన్ వద్ద కు విచ్చేసిన మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ ను సావిత్రిబాయి పూలే మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షులు జి. రమణమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ ను ప్రస్తుత యువత అంతా స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. మహిళా సంక్షేమ సంఘం తరఫున రానున్న కాలంలో ఎన్నో సేవా కార్యక్రమాలను చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ ఆశయాలు భావితరాలకు ఆదర్శం

సావిత్రిబాయి పూలే మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షులు జి రమణమ్మ.

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: మహాత్మా గాంధీ ఆశయాలు భావితరాలకు ఆదర్శమని సావిత్రిబాయి పూలే మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షులు జి రమణమ్మ అన్నారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలను దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారన్నారు సమ సమాజ స్థాపన కోసం మహనీయులు ఎంతో కృషి చేశారని వారిని ఆదర్శంగా ప్రస్తుత యువత తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ గాంధీయ మార్గాన్నే ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఆమోదం రద్దు చేయాలి

విశాలాంధ్ర-బెలగాం: బోయ, వాల్మీకి, బెంతు, ఒరియా కులాలను గిరిజన తెగల జాబితాలో కలపాలని అసెంబ్లీలో తీర్మానం చేసి ఆమోదం తెలిపారని ఆ ఆమోదం రద్దు చేయాలని గిరిజన సంక్షేమ సంఘం నాయకులు తాడంగి సాయిబాబు, పాలక రంజిత్ కుమార్ లు డిమాండ్ చేసారు. ఈమేరకు పార్వతీపురం మండలం డికె పట్నం అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరాహారదీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇతర కులాలను గిరిజన తెగల జాబితాలో కలిపితే ప్రస్తుతం ఉన్న గిరిజనులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడు గిరిజన అసెంబ్లీ, ఒక అరకు ఎంపి స్థానాలు వైసిపికి ఇస్తే ఇదా మీరు చేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. గతంలో చంద్రబాబు తీర్మానం చేస్తే తెలుగుదేశం పార్టీని గిరిజనులు వ్యతిరేకించారని వైసిపికి అదే పరిస్థితి వస్తుందని స్పష్టం చేసారు. తక్షణమే అసెంబ్లీ తీర్మానం, ఆమోదం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు. గిరిజన ఎమ్మెల్యేలు, ఎంపి, గిరిజన మంత్రి తీర్మానం, ఆమోదాన్ని రద్దు చేసే విధంగా ముఖ్యమంత్రిపై వత్తిడి తేవాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో గిరిజన నిరుద్యోగ సంఘం నాయకులు ఆరిక ప్రభాకరరావు, రైతుకూలీ సంఘం నాయకులు జన్ని ముత్యాలు, ఎస్.యు నాయకులు పల్ల సురేష్, చెల్లూరి సీతారాం, సీతారాం, జిఎస్యు నాయకులు పాలవలస భగవాన్, ఆడారు గ్రామ పంచాయతీ సర్పంచ్ సీదరపు దిబ్బన్న, పువ్వుల అర్లప్ప, ఓటక సుందర్రావు, ఓటక ప్రశాంత్, సీదరపు రాజు, పల్ల రవి, గిరిజన యువత, పాల్గొన్నారు.

గెద్దలుప్పికూడలిలో జాతిపిత జయంతి వేడుకలు

విశాలాంధ్ర-సీతానగరం :మండలంలోని గెద్దలుప్పి జంక్షన్ లో ఉంటున్న మహాత్ముని విగ్రహం దగ్గర కృషి విద్యానికేతన్ ఉపాధ్యాయులు, పిల్లలు కలిసి జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని నిర్వహించారు. స్థానిక బల్లకృష్ణాపురం సర్పంచ్ నడిమింటి రామకృష్ణ, బగ్గందొరవలస సర్పంచ్ అధికారి నారాయణరావు, సచివాలయం పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ మీనాతో పాటు కృషి విద్యా సంస్థల అధినేత ద్వారపురెడ్డి శ్రీనివాసరావులు జాతిపిత గాంధీజీ విగ్రహానికి క్షీరాభిషేకంచేశారు.

పాచిపెంట: జాతిపిత మహాత్మాగాంధీ జీవితం ప్రపంచానికే స్ఫూర్తి దాయకమని ఎంపీపీ బి ప్రమీల అన్నారు సోమవారం పాచిపెంట మండల పరిషత్ కార్యాలయం వద్ద మహాత్మా గాంధీ జయంతి వేడుకలను జరుపుకున్నారు ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి పాచిపెంట వీరం నాయుడు పద్మాపురం సర్పంచ్ వీరయ్య వైకాపా నాయకుడు వీరపుదొర శ్రీనివాసరావు ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

వంగర : మహాత్మాగాంధీ 154వ జయంతిని వంగర, అరసాడ, కొండచాకరాపల్లి, వంగర గ్రంథాలయం మద్దివలస గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు.సోమవారం నాడు మండల కేంద్రం వంగర లో మహాత్మా గాంధీ విగ్రహానికి తహ శీల్దార్ ఐజాక్ ఎంపీడీవో శశిభూషణ రావు, ఏ పీఎంచక్రపాణి తదితరులు గాంధీవిగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంతేకాక అరసాడ గ్రామంలో మద్దిల వైకుంఠ రావు తదితరులు, వంగర గ్రంథాలయం వద్దను కాంబో తుల రవణ మాస్టర్ తదితరులు, మద్దివలసలో బీజేపీ జిల్లా ప్రధాన కార్య దర్శి ఉత్తరావెల్లి మోహన్ రావు,కొండ చాకరాపల్లి గ్రామంలో చిట్టిబాబు గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేశారు. అనంతరం ఈ సంద్భంగా బీజేపీ విజయనగరం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉత్తరావెళ్ళి మోహన్ రావు మాట్లాడారు. కార్యక్రమంలో తహ శీల్దార్ కార్యాలయ, వెలుగు తదితర కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలో గాంధీ విగ్రహం ఆవిష్కరణ

కొమరాడ: మండలంలో కోటిపాం పంచాయతీ కోటిపాము గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాల లో సోమవారం గాంధీజీ జయంతి సందర్భంగా గాంధీజీ విగ్రహం సర్పంచ్ చేతులు మీదుగా ఆవిష్కరించారు ఈ సందర్భంగా కోటిపాము సర్పంచ్ సుంకర సుగుణ మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హేమ పాఠశాల సిబ్బంది సచివాలయం సిబ్బంది సుంకరి వెంకటరమణ ప్రజలు పాల్గొన్నారు

జనసేన నేత గురాన అయ్యలు ఆధ్వర్యంలో...

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : మహనీయుల ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు. మహాత్మా గాంధీ ,లాల్ బహదూర్ శాస్త్రి జయంతులను జరిపారు. సోమవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అనిశ్చిత పరిస్థితుల నుండి గట్టెక్కాలంటే ప్రజాపాలన రావాల్సిందే అన్నారు. సిఎం జగన్ కబంధ హస్తాల్లో చిక్కుకున్న రాష్ట్రానికి జనసేన-టిడిపి కూటమితో విముక్తి కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో జనసేన నేతలు డి.రామచంద్రరాజు, మాతా గాయిత్రి, పితాల లక్ష్మీ, దుప్పాడ జ్యోతి, పిడుగు సతీష్, అడబాల వేంకటేష్ , ఏంటి రాజేష్ , ఎమ్ .పవన్ కుమార్ , వజ్రపు నవీన్ కుమార్, పృథ్వీ భార్గవ్, కె.సాయి, సురేష్ కుమార్, హిమంత్ కుమార్ ,కోలగట్ల తేజ పాల్గొన్నారు.

భోగాపురం: భోగాపురంలో గాంధీ విగ్రహానికి నెల్లిమర్ల నియోజకవర్గం జనసేన నాయకురాలు లోకం మాధవి పూలమాలలువేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అనంతరం చాకివలస గ్రామ ప్రజలతో కలిసి స్వచ్ఛ హి సేవ నిర్వహించారు. ఉత్సాహంగా పాల్గొన్న గ్రామస్తులు ఇక మీదట మా గ్రామానికి మేమే శ్రమదానం చేసి మా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో భోగాపురం జనసేన పార్టీ మండల అధ్యక్షులు వందనాల రమణ, సీనియర్ నాయకులైన పల్లంట్ల జగదీష్, జన సైనికులు, పాల్గొన్నారు.

విజయనగరం టౌన్: జాతిపిత మహాత్మా గాంధీ జయంతి ఉత్సవాలను అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఘనం గా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఇ. మువ్వల లక్ష్మణ రావు మాట్లాడారు. ఈ సందర్భంగా, ఏ.పి.ఈ.పి.డి.సి.ఎల్ మేనేజ్మెంట్ వారి ఆదేశాలకు అనుగుణంగా అన్ని ఆపరేషన్ సెక్షన్ కార్యాలయాల్లో ప్రతీ నెల 2 వ తేదీ న విద్యుత్ భద్రతా దినోత్సవం జరుపుతున్నట్లు తెలియజేసారు.

చంద్రబాబు పై అక్రమ కేసును ఖండిస్తూ బేబీనాయన నిరసన

విశాలాంధ్ర-బొబ్బిలి: మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా టిడిపి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా సోమవారం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీనాయన ఇంట్లోనే జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి మహాత్మా గాంధీ చిత్రపటంతో నిరసన చేపట్టి నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీనాయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ లైట్లు ఆర్పి కొవ్వొత్తులతో నిరసన

పార్వతీపురం: టీడీపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబుకు సంఘీభావాన్ని తెలియజేస్తూ, తక్షణమే బెయిల్ మంజూరు చేసి విడుదల చేయాలని కోరుతూ విద్యుత్ లైట్లు ఆర్పి కొవ్వొత్తులు వెలిగించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ జగదీష్, టీడీపి నియోజక వర్గ ఇంచార్జి విజయ్ చంద్ర,మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో చీకటిలో కొవ్వొత్తులతో నిరసన తెలిపారు . ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు గర్భాపు ఉదయభాను, గొట్టాపు వెంకటనాయుడు, బార్నాల సీతారాం, గుంట్రెడ్డి రవికుమార్, దొగ్గ మోహన్, కొల్లి తిరుపతిరావు, పెంకి వేణు గోపాల నాయుడు, రౌతు వేణుగోపాల నాయుడు, పోల సత్యనారాయణ, బోను దేవిచంద్రమౌళి, కోరాడ నారాయణరావు, సాల హరి, పెంకి పార్వతి, గొట్టాపు గౌరీశ్వరి, గాజాపు మంగమ్మ, బడేగౌరునాయుడు, పెంట సత్యం నాయుడు, బుడితి శ్రీను,శ్రీరాములు, సబ్బాన శ్రీను,గౌరజాన చంద్రమౌళి, టి వెంకటరమణ, కోలా బాబు, ఎస్ భాస్కరరావు, జాగాన రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

డా. కేఏ నాయుడు ఆధ్వర్యంలో తెలుగు మహిళలు రిలే దీక్షలు

గజపతినగరం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు చేసినందుకు నిరసనగా సోమవారం గజపతినగరంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కే ఏ నాయుడు ఆధ్వర్యంలో తెలుగు మహిళలు రిలే నిరాహార దీక్ష చేపట్టారు ఈ నిరాహార దీక్షకు జనసేన పార్టీ నాయకురాలు మాజీ మంత్రి పడాల అరుణ తన అనుచరులతో వచ్చి నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు అనంతరం ఎన్టీఆర్ విగ్రహం నుండి నాలుగు రోడ్ల జంక్షన్ వరకు ర్యాలీగా వెళ్లి పలు నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు గంట్యాడ శ్రీదేవి వైకుంఠపు మైథిలి ప్రియాంక రొంగలి రమణమ్మ ముంజేటి పార్వతి జనసేన నాయకురాలు పడాల అరుణ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

న్యాయమే గెలుస్తుంది

సీతంపేట: చంద్రబాబు ఏ తప్పు చేయలేదని, న్యాయమే గెలుస్తుందని,అల్లూరి సీతారా మరాజు వేషధారణలో నిరసన తెలియజేస్తున్న పాలకొండ నియోజకవర్గ ఇంచార్జ్ నిమ్మక జయక్రిష్ణ సీతంపేట మండల కేంద్రంలో శాంతియుత పోరాటానికి ప్రతీక అయిన జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా చంద్రబాబు రాజమండ్రి జైల్లో చేస్తున్న దీక్షకు మద్దతుగా వారి సతీమణి నారా భువనేశ్వరి శాంతియుత నిరసన దీక్ష కార్యక్రమం చేస్తున్న సందర్భమున వారికి సంఘీభావంగా పాలకొండ నియోజకవర్గ ఇంచార్జ్ నిమ్మక జయక్రిష్ణ గారి ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కర్నెన అప్పలనాయుడు, ఎస్ టి సెల్ రాష్ట్ర కార్యదర్శి బిడ్డిక చంద్రరావు,మాజీ ఏఎంసి చైర్మన్ పొదిలాపు క్రిష్ణమూర్తి నాయుడు, సీతంపేట మండల పార్టీ అధ్యక్షులు సవర తోట మొఖలింగం, పాలకొండ మండల పార్టీ అధ్యక్షులు గండి రామినాయుడు, పాలకొండ టౌన్ పార్టీ అధ్యక్షులు గంట సంతోష్, వీరఘట్టం మండల పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయ భాస్కర్, భామిని మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మెడిబోయిన జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.



జామి: నారా భువనేశ్వరి దీక్షకు మద్దతుగా మండలంలోని టీడీపీ నేతలు కార్యకర్తలు సోమవారం నుంచి రిలే దీక్షలు చేపట్టారు. మండల పార్టీ అధ్యక్షుడు పి. స్వామి నాయుడు, ప్రధాన కార్యదర్శి వర్రి రమణ, విశాఖ పార్ల మెంటరీ పార్టీ మహిళ ఆర్గనైజింగ్ కార్యదర్శి మాకిరెడ్డి శ్రీలక్ష్మి ,తెలుగు యువత నాయకులు బండారు జగన్ ఆధ్వర్యంలో పలువురు నేతలు జామి బస్టాండ్ లో దీక్ష ప్రారంభించారు.